తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల

వనపర్తి | నారాయణపేట

నాగర్ కర్నూల్

శనివారం

06 ఏప్రిల్ 2024

పేజీలు : 08






# రైతుల హామీలపై కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తాం..నిలదీస్తాం

**మహబూబ్ నగర్‌లో బిజెపి రైతు సత్యాగ్రహ దీక్ష**

- మహబూబ్ నగర్‌లో బిజెపి రైతు సత్యాగ్రహ దీక్ష
- హామీలు నెరవేర్చే వరకు కాంగ్రెస్ ను వదిలిపెట్టం
- హామీల అమలుపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలి
- బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ

మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)

గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆచరణకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చని దృష్ట్యా హామీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని, నిలదీస్తామని డీకే ఆరుణ అన్నారు. మిగతా6లో



## అంబలి కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ ఏప్రిల్ 05 (జనంసాక్షి)**

నర్వ మండలం పాతర్ చేడ్ గ్రామంలో బోలుబండ వారి ఉచిత అంబలి కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. అనేక గ్రామాలకు ప్రధాన కూడలిగా ఉన్న పాతర్ చేడ్ గ్రామంలో బోలుబండ కుటుంబ సభ్యులు గత కొన్నేళ్లుగా ప్రతి వేసవి కాలంలో ఉచిత అంబలి కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అంబలి ఆకలితో ఉన్నవాడి కడుపు నింపుతుందని అలాంటి అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఆకలి దప్పికలు తీరడం జరుగుతుందన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, నాయకులు వివేక వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శరణప్ప, కృష్ణారెడ్డి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శం

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్బంగా స్థానిక ఐడిఓసి కార్యాలయం సమావేశ హల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వాలన చేసి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. మిగతా6లో




## ఆరోగ్యకరమైన ఆహారం అందించాలి..!



### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

హోటల్‌కు వచ్చే వినియోగదారులకు ఆరోగ్యకరమైన ఆహారం అందించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని క్రిస్టియన్ పల్లిలో ఎన్ఆర్ గ్రాండ్ హోటల్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వినియోగదారులు ఈ హోటల్‌కి రాగానే అహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని, నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించి యాజమాన్యం ప్రజల మన్ననలను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, టిపిసిసి అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, నిర్వాహకులు నిరంజన్ రెడ్డి, మోహన్ రెడ్డి, మహబూబ్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, సుధాకర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, గట్టు వెంకట్ రెడ్డి, అజ్మత్ అలి తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నమ్మించి నట్టేట ముంచిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

## బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ నాగు రావు నామాజీ

**గద్వాల నడిగడ్డ, మార్చి 5 (జనం సాక్షి.)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు డీకే అరుణ సూచన మేరకు శుక్రవారం గద్వాల పట్టణం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయం డీకే బంగ్లాలో నిర్వహించిన బిజెపి రైతు దీక్షలో రాష్ట్ర క్రమశిక్షణ చైర్మన్ నాగూ రావు నామాజీ పాల్గొని రైతులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని రెండు లక్షల రుణమాఫీ,రైతు బంధు 15వేల రూపాయలు ,కౌలు రైతులకు 12000 , క్వింటాల్‌కు 500 రూపాయలు బోనసస్ ఇస్తానని చెప్పి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ అసమర్థపాలన కారణంగా రాష్ట్రంలో కరువు పరిస్థితుల ఏర్పడినట్లు తెలిపారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ సక్రమంగా అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రైతులకు రూ.2 లక్షల పంట రుణ మాఫీ, రైతు భరోసా,క్వింటాలు వరికి రూ.500 బోనస్ చెల్లించాలి. బోనస్ వంటి పలు అంశాల ఊసే లేదన్నారు. ఎకరానికి రూ.25 వేల పంట నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించాలన్నారు. రైతుల సమస్యలను పట్టించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి ,కౌన్సిలర్ రజక జయశ్రీ,మహిళ మోర్చా స్వప్న, మైనార్టీ మోర్చా అధ్యక్షుడు మాలిమ్ ఇసాక్, బిజెపి సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్, దాసు ,భీమ్లా నాయక్, హానిమి రెడ్డి ,తిమ్మా రెడ్డి,మండల అధ్యక్షులు, వార్డు ఇంచార్జ్‌లు తదితరులు ఉన్నారు.




# ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఐ (ఎం)ను గెలిపించండి

- పెట్టుబడిదారుల కొమ్ముగాసే బిజెపిని చిత్తుగా ఓడించండి
- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి

**చేర్యాల ఏప్రిల్ 05 (జనం సాక్షి) :**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఐ (ఎం)ను గెలిపించాలని, పెట్టుబడిదారులకు కొమ్ముగాసే బిజెపిని చిత్తుగా ఓడించాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి కోరారు. శుక్రవారం చేర్యాల పట్టణ సిపిఐ ఎం కార్యాలయంలో చేర్యాల రూరల్ పార్టీ మండల కమిటీ సమావేశం గొర్రె శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న సిపిఐ(ఎం) పార్టీ ని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని, దేశ సంపదను ప్రైవేటీకరణ పేరుతో బడా పెట్టుబడిదారులకు అప్పగిస్తు ప్రజలపై అనేక భారాలు మోపుతున్న బిజెపిని చిత్తుగా ఓడించాలని ఈ పార్లమెంటు ఎన్నికల సమయంలో సిపిఐ(ఎం) కార్యకర్తలు ఆలుపెరగకుండా తమ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపుకు కృషి చేయాలని మల్లారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య, మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, మండల కమిటీ సభ్యులు మల్కని ఎల్లయ్య, నాగపురి కనకయ్య, దర్శనం రమేష్, రేపాక కుమార్, ఎం,డి కరీం, తదితరులు పాల్గొన్నారు.



# పంచతంత్ర పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**చేర్యాల ఏప్రిల్ 05 (జనం సాక్షి) :**

గ్రాడ్యుయేషన్ డే ను పురస్కరించుకుని చేర్యాల మండల కేంద్రంలోని పంచతంత్ర పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం యూకేజీ, ఐదో తరగతి విద్యార్థులు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ బాలకిషన్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు మంచి విద్యను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. రానున్న అకాడమిక్ విద్యా సంవత్సరంలో మరిన్ని కార్యక్రమాలతో యాక్టివిటీ బేస్ లర్నింగ్ రైటింగ్, రీడింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ కొరకు ప్రత్యేక శిక్షణ ఇస్తామని తల్లిదండ్రులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కింగ్స్టన్ బి.ఎడ్ కాలేజ్ ప్రిన్సిపల్ సిహెచ్ అనంతరెడ్డి మరియు లైఫ్ కోచ్ బొడ్డు వినోద్ కుమార్ పాల్గొని అకాడమిక్ ఎక్సలెన్స్ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులకు నృత్యలు తల్లిదండ్రులను అబ్బుర పరిచాయి. ఉపాధ్యాయులు కీర్తన, అంబికా, స్నేహ, చంద్రిక, పావని, అరిసియా, సంధ్య, అనూష, ఫరీద్ లను ప్రిన్సిపల్ శ్యామల సన్మానించారు. ఈ కార్యక్రమంలో 250 మంది తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాదిగలకు తీవ్ర అన్యాయం చేసింది

## ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కరిగెల్ల దశరథం

**బిజినపల్లి ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు సీట్ల కేటాయింపుల్లో మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిందని ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కరిగళ్ళ దశరథం ఆరోపించారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో ఎంపీ సీట్లు మాదిగలకు కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందంటూ నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మాదిగలను మోసం చేసిందని అన్నారు. పార్లమెంటు సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు మూడు సీట్లు ఉంటే రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా కేటాయించకుండా కాంగ్రెస్ పార్టీ మాదిగలకు నమ్మకద్రోహం చేసిందని నమ్మకద్రోహం చేసిందని అన్నారు దళితుల్లో ఇరవై శాతం ఉన్న మాలలకు రెండు సీట్లు కేటాయించి ఊరికి ఒక్కరు లేని బండ్ల కులానికి ఒక సీటు ఇచ్చి 70 శాతం ఉన్న మాదిగలకు ఒక సీటు కూడా ఇవ్వకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మాదిగల మద్దతుతోనే నేను ఇస్తాయికే దిగానని నా సొంత కులం నన్ను పట్టించుకోకపోయినా మాదిగలు మాత్రం నా ప్రతి ఎదుగుదలలో నా వెన్నె ఉంటూ నన్ను ఆదరించారని అనేక వేదల వేదికల మీద మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలు ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలమంతా ఏకమవుతామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కరిగల రాజకుమార్, లేట్ల అశోక్, ముంగి నాగరాజు, మిద్దె మచన్న, నరిగె ఉష, అన్న నాగరాజు, కట్నాల శివ, మహేందర్, తిరుపాల్, మంగి రాజేష్ తదితరులున్నారు





# ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**మల్దకల్ ఏప్రిల్ 5 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో మాజీ ఉప ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్117 వ జయంతి సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయనందం,టోక్కు చిన్నయ్యఆధ్వర్యంలో జగ్జివన్ రామ్, చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ పేదల పక్షాన పోరాడిన వాడు,బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశాడని జగ్జివన్ రామ్ సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు జయనందం,టోక్కు చిన్నయ్య,తుర్కంబాయి తిమ్మప్ప, కిందిబాయి ఆంజనేయులు, ఏసన్న, మెలిగిరి నరసింహులు, జేసేపులు,యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పరశురాముడు, లక్ష్మి నారాయణ, కె. రాజశేఖర్, కుమ్మరి వీరేష్, నరేష్, ఎలుక నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**రాయికోడ్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)**



రాయికోడ్ మండల్ మాజీ మండల బిజెపి అధ్యక్షులు సతీష్ కుమార్ పటేల్ కు జిల్లా స్థాయిలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా నియమించినందుకు మండల ప్రజలు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మండలంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.



# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**కోహెడ ఏప్రిల్ 05 జనం సాక్షి:**

మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్117 వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులుగుండారం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మార్పీఎస్ నాయకులు వేల్పుల సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు వేల్పుల సంపత్, గుండారం రాజన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షులు మంద మల్లేశం, శ్రీరాములపల్లి మాజీ సర్పంచ్ చిట్యాల బాలరాజు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు యాటెల్లి రాజు, వేల్పుల శంకర్, పొన్నాల చంద్రమౌళి,

# పేటలో సిఎం దిష్టి బొమ్మ దగ్ధం

## రేవంత్ రెడ్డి, ఖర్గేలు, మాదిగ జాతి ద్రోహులు



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు ఒక్క సీటు ఇవ్వక పోవడాన్ని నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సి ఎం.రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా అధ్యక్షులు కరెప్ప అలియాస్ కళ్యాణ్ మాట్లాడుతూ పార్లమెంట్ సీట్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలకు కేటాయించకుండా మూడు సీట్లలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క సీటు కూడా ఇవ్వకుండా రేవంత్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాదిగ సమాజానికి ద్రోహం చేశాడని మండిపడ్డారు..మాదిగలకు ఒక్క సీటు కేటాయించని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి మొండి వైఖరికి అలాగే ప్రతి మాదిగల ఎదుగుదలలో వెనంట ఉన్నారని అనేక వేదికల మీద మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు మాదిగలకు అవకాశాలు ఇవ్వకుండా అవమాన పరుస్తూ నమ్మకద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. మాదిగలకు ద్రోహం చేసిన పార్టిలన్నిటిని భూస్థాపితం చేశామని కాంగ్రెస్ పార్టీకి కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం కోసం మాదిగలంత ఏకమవుతమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ,నారాయణపేట టౌన్ అధ్యక్షులు బి.ఆనంద్ మాదిగ, ప్రధాన కార్యదర్శి టి.అశోక్ మాదిగ, ఉపాధ్యక్షులు ప్రవీణ్ మాదిగ, కే.వెంకటేష్ మాదిగ, కార్యవర్గ సభ్యులు భీంశప్పా మాదిగ, శ్రీను మాదిగ, నగేష్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల్లో లీగల్ సెల్ పాత్ర కీలకం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
ఎన్నికల్లో లీగల్ సెల్ పాత్ర కీలకమైందని నారాయణపేట జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ అన్నారు.శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన బిజెపి రాష్ట్ర స్థాయి లీగల్ సెల్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో జాతీయ లీగల్ సెల్ ప్రముఖులు సాకేత్ గుప్త,వరుణ్ చుగ్, మోహిత్ జి ,రాష్ట్ర కన్వీనర్ రామారావు పాల్గొని అనేక సూచనలు చేశారని తెలిపారు. ఎన్నికల్లో లీగల్ సెల్ ప్రధాన భూమిక పోషించాలని సూచించారని తెలిపారు. సభలు, సమావే శాలకు, ప్రచారానికి అవసరమైన అనుమ తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని సూచించినట్లు తెలిపారు.

## మాదిగలను చైతన్యం చేయడం కోసమే పల్లె నిద్ర కార్యక్రమం

### తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5(జనం సాక్షి):**
పొరంపోగు ఇనాం భూములకు, విద్య హక్కు చట్టం అమలుకై మాదిగ వాడల్లో పల్లెనిద్ర కార్యక్రమం చేపడతామని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మీసాల రామన్న మాదిగ మాట్లాడుతూ ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా మాదిగలను చైతన్యం చేయడం కోసం, మాదిగలకు రావలసిన హక్కుల అమలుకై పోరాడుతామని అన్నారు. విద్య హక్కు చట్టం అమలయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ లో



నిర్వహించే పల్లెనిద్ర కార్యక్రమాన్ని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బోల్లె విష్ణు మాదిగ, జిల్లా నాయకులు దర్శనాల సాయికుమార్, ఎల్లయ్య, నరసింహ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బక్తిశ్రద్ధలతో గోపూజ వాసవి మాత పారాయణం

**కల్వకుర్తి ఏప్రిల్ 5(జనం సాక్షి)**
పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పవిత్రమైన శుక్రవారం రోజు లోక కళ్యాణార్థం ప్రపంచ శాంతి కోసం ప్రవచనకర్త జూలూరి స్వరూప రాణి నేతృత్వంలో గోపూజ వాసవి మాత పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు.గోవులకు పూజ చేశారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గోవులకు పూజ చేయడం ఎంతో మేలు చేస్తుంది అన్నారు. అనంతరం వాసవి పారాయణం నిర్వహించారు. రాష్ట్రంలోని 102 వాసవి మాత దేవాలయాలలో వాసవి మాత పారాయణం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని కల్వకుర్తిలో 93వ ఆలయం అని స్వరూప రాణి చెప్పారు.పారాయణం అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జూలూరు ప్రకాష్ , నరసింహులు గుప్తా, సంపత్ కుమార్ పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా ఆముదాల రంజిత్ రెడ్డి

**చేర్యాల ఏప్రిల్ 05 (జనంసాక్షి):**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా ఐదో మహాసభలు సిద్దిపేట పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఇటీవల జరిగాయి. ఈ సభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు ప్రకటించారు. ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడిగా చేర్యాల పట్టణానికి చెందిన ఆముదాల రంజిత్ రెడ్డి ఎన్నికయ్యారు. చేర్యాల మండలం నుంచి జిల్లా కమిటీ సభ్యులుగా అత్తిని హారిక, పూర్వ రాకేష్ రెడ్డి, నాగపూరి కిరణ్, సుద్దాల భాస్కర్, తాడూరి భరత్ కుమార్, గొల్ల సంజు యాదవ్ లు ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో అనేక విద్యారంగ సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ప్రభుత్వ సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, గ్రామీణ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలు కల్పించాలని,, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, పర్మిషన్ లేకుండా నడుపుతున్న పాఠశాలల కళాశాలలుపై చర్యలు తీసుకోవాలని తదితర సమస్యల సాధన కోసం పాటుపడతామన్నారు.



## ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ

**మల్దకల్ ఏప్రిల్ 5 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు శుక్రవారంభీమ్ నగర్ కాలనీలో మహారాష్ట్ర,సాంగ్లీ వివిధ ప్రాంతాల నుండి బతుకుదెరువు కొరకు వచ్చిన సంచార జాతులు ఎండల గురించి తెలియజేస్తూ తరచూ నీటిని తాగాలని ఎండకు ఉండరాదని డిహైడ్రేషన్ వచ్చినచో లీటర్ నీటిలో ఓఆర్ఎస్ ప్యాకెట్ నందు ఐదు స్పూన్ల ఓఆర్ఎస్ కలుపుకొని 24 గంటల్లోపు త్రాగాలని చిన్న పిల్లలను ఎండలకు తిప్పరాదని తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తినచో ప్రభుత్వ ఆసుపత్రికి రావాలని సూచించారు. జిల్లా అంతట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో..గ్రామాలలో జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేసి వాడే విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ ఉద్యోగస్తులు సిహెచ్ ఓ రామకృష్ణ, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్సుద్, సీసీ వెంకటేష్ లెక్చరర్ కొండన్న తదితరులు పాల్గొన్నారు.



## భారీ బహిరంగ సభను విజయవంతం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు

**బిజినేపల్లి ఏప్రిల్ 5 (జనం సాక్షి)**
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు తుక్కుగూడలో నిర్వహించే భారీ బహిరంగ సభను ప్రజలు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు భావితరాల ప్రధాని రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ కార్కే ముఖ్య అతిథులుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఇట్టి బహిరంగ సభకు మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అత్యధికంగా పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బంగారి పర్వతాలు, మిద్దె సూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




## వైభవంగా గణ గౌర్ పూజలు

**నారాయణపేట మండలం (జనం సాక్షి):**
పేట పట్టణంలోని సరాఫ్ బజార్ పాండురంగ స్వామి దేవాలయములో గణ గౌర్ పూజ సందర్భంగా మహేశ్వరి సమాజ్ మహిళలచే భజన సంకీర్తనలతో గౌరి మాత ఉత్సవ మూర్తి విగ్రహం శోభయాత్ర ప్రత్యేక పూజలతోపాటు మహా మంగళ హారతి అన్నప్రాసద వితరణ నిర్వహించారు ఇకార్యక్రమంలో ప్రేమలత, పుష్పలత, కాంత, రేణుక, సునీత, రచన లాహొటి, ఆర్తీ, శశి, హేమ భట్టడ్, బన్సిలాల్, శ్రీనివాస్, ఆనంద్ లాహొటి, ప్రకాష్, ఘన్శ్యామ్ భట్టడ్ తదితరులు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షెడ్యూలు కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారిని కన్యా కుమారి మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అమలు పరచడంలో జగ్జివన్ రామ్ ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పోరేషన్ ఈడి. హరినాథ్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, డి డబ్లుఓ నర్సింహా, అదనపు డీ అర్.డి.ఓ అంజయ్య, అంబేద్కర్ సంఘం సభ్యులు సూర్య కాంత్ ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల వార్డెన్లు, పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
బడుగుల ఆశాజ్యోతి భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబు జగ్జివన్ రామ్ అని ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని నారాయణపేట ఎంపిపి అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డిపేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం నారాయణపేట ఎంపిపి కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ఆయన పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పి.రాములు,రవీందర్ గౌడ్, కార్యాలయ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి ,రమేష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిద్దమని అంబేద్కర్ సంఘం నాయకులు పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శుక్రవారం నారాయణపేట అంబేద్కర్ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, విజయ్ కుమార్ ,ఆశప్ప, కృష్ణ, లక్ష్మణ, శరణప్ప, సూర్యకాంత, బాబు మేస్త్రి, కృష్ణ అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
జీవిత పర్యంతం దేశ సేవకే అంకితమై నవభారత నిర్మాణానికి పునాదులు వేసిన దార్శనికుడు బాబు జగజీవన్ రామ్ చుపిన బాటలో నడుద్దామని పిఆర్టియు నారాయణపేట జిల్లా శాఖ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు పి.నరసింహారెడ్డి, యాదగిరి జనార్దన్ రెడ్డి, యం.లక్ష్మారెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జివన్ రామ్ చేసిన సేవలను కొనియాడుతూ ఆలోచనల్లోని పరిపక్వత, మాటల్లోని సూటిదనం, నిర్ణయాల్లో లోతైన అవగాహన,కష్టాల్లో కృంగిపోక మొక్కవోని ధైర్యం బాబు జగ్జీవన్ రామ్ సొంతమని అన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట, దామరగిద్ద మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు ఎం.రఘువీర్, సత్యనారాయణ రెడ్డి, ఎం. జనార్ధన్, విశ్వనాథ్, ది ఎస్ ఓ భాను ప్రకాష్, నాయకులు శ్రీనివాస్, అనిల్ కుమార్ సత్యనారాయణ, షాంబులింగం, ప్రకాష్, రాజు నాయక్, గోపాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు



**నారాయణపేట మండలం (జనం సాక్షి):**
జిల్లా కేంద్రం వీరసవర్కర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ సామాజిక సమరత ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు,ఈ కార్యక్రమానికి విశ్వహిందూ పరిషత్ కార్యదర్శి ప్రవీణ్ కదుదాస్. మీలగిరి కాంబ్లే.అనంతరెడ్డి బజరంగ్దళ్ కార్యకర్తలు వెంకటేష్. ఆకాష్. విజయ్. మహేష్. భరత్ రితేష్. రవి తదితరులు పాల్గొన్నారు.



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 05 (జనంసాక్షి):**
అంటరానితనం నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన గొప్ప సంఘసంస్కర్త బాపు జగ్జీవన్ రాం అని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. బాపు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్ ఏప్రిల్ 05 (జనంసాక్షి)**
బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ సమాజంలో మార్పు కోసం పాటుపడాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



**సదాశివపేట జనం సాక్షి :**
సదాశివపేట పట్టణంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జన్మదినాన్ని పురస్కరించుకుని అధ్యక్షుడు సుక్కల్ల నాగరాజు ఆధ్వర్యంలో పూలమలలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చింత ప్రబాకర్, మున్సిపల్ ఛైర్పర్సన్ అపర్ణ శివరాజ్ పాటిల్, బాబు జగ్జీవం రామ్ ఉత్సవ కమిటీ నాయకులు కిష్టపురం రాజు, సుక్కళ్ళ యాదయ్య, మర్పల్ల సుధాకర్, సుక్కళ్ల శ్రీకాంత్ మల్లాల ప్రశాంత్, రామరాజు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



**తూప్రాన్, ఏప్రిల్ 5(జనం సాక్షి):**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు తూప్రాన్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పసుల నరసింహులు, ప్రధాన కార్యదర్శి గజ్జెల కృష్ణ, సర్గల రాములు, కాలకంటి సత్తయ్య, చండీ శ్రీనివాస్, ప్రకాష్, బీసీ నాయకులు భాగ్యరాజ్, గడ్డం ప్రశాంత్ శివకృష్ణ గౌడ్, మల్లికార్జున గౌడ్, మహేష్, జానకి గౌడ్, ముస్లిం నాయకుడు అప్సర్, బాయికాడ అంజనేయులు, వివిధ నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.




**చేర్యాల ఏప్రిల్ 05 (జనం సాక్షి) :**
స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంతో పాటు ఆయా గ్రామాలలో జగ్జీవన్ రావు చిత్ర పటానికి పులా మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



**పటాన్చెరు ఏప్రిల్ 5 (జనం సాక్షి)**
దార్శనికుడు, దేశంలో సమసమాజ స్థాపనకు కృషి చేసిన స్వాతంత్ర సమరయోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం పటాన్చెరు పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, కొమురగూడెం వెంకటేష్, రుద్రారం శంకర్, అంతిరెడ్డి, సీనియర్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**
బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ జి రవి నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్‌లు పూలమాల వేసి నివాళుల అర్పించారు. కలెక్టర్ కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పలువురు ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



**అలంపూర్ ఏప్రిల్ 5(జనం సాక్షి)**
స్వాతంత్ర్య సమరయోధుడు, సమ సమాజ నిర్మాణానికి అవిశ్రాంతంగా పోరాటం చేసిన దళిత జాతి ముద్దుబిడ్డ, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శంగా తీసుకోవాలని మాజీ ఎంపీ మంద జగన్నాథ్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండేరు గ్రామంలో మాజీ ఎంపి మంద జగ్గన్నథం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంద శ్రీనాథ్‌లు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కొండేరు గ్రామ ఎంపీటీసీ వీరన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకాంత్, యోహాను, బీచుపల్లి, బీసన్న, రాజు, ఎసన్న, యువరాజు, రఘు, వెంకటేష్, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య



**మక్తల్ ఏప్రిల్ 05(జనంసాక్షి)**

పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మ గెలుపు కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అన్నారు. శుక్రవారం మక్తల్ పట్టణంలోని బీ.కొండయ్య నివాసంలో బిజెపి టౌన్ అధ్యక్షుడు బాయికాటి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య అధ్యక్షతన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం బి.కొండయ్య మాట్లాడుతూ గత పార్లమెంటు ఎలక్షన్‌లో డీ.కే.అరుణమ్మ ప్రచారకార్యక్రమం అలస్యమైనందు న 40 వేల సమీప ఓట్లు తక్కువ వచ్చి రెండవ స్థానానికి వెళ్లడం జరిగిందని తెలిపారు. కానీ ప్రస్తుతం దేశంలో నరేంద్ర మోడీ హావ నడుస్తున్నది కనుక రాష్ట్రంలో ను భారతీయ జనతా పార్టీ 12 ఎంపీ సీట్లు గెలువాలని ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుడై ఒక నరేంద్ర మోడీ అయి ఈసారి పాలమూరు గడ్డపై కమలం పువ్వు జెండా ఎగరాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కనుక అన్ని విధాలుగా ముందుగానే ప్రచార కార్యక్రమం మొదలుపెట్టాం. కాబట్టి మహబూబ్‌గర్ పార్లమెంటు అభ్యర్థి డి.కే.అరుణమ్మ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త పార్టీ కోసం ఎన్నికల సమయంలో కేవలం రెండు గంటల సమయం మాత్రమే కేటాయించి బూత్ వైజుగా ప్రతి ఇంటిని వదలకుండా నరేంద్ర మోది దేశానికి చేసినటువంటి పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు చేరువయ్యేలా చూడాలని కోరారు. దేశ ప్రజల సంక్షేమం కోసం దేశ అభివృద్ధి కోసం 370 ఆర్టికల్ వంటి కఠినమైన చట్టాలను తొలగించి దేశ అభివృద్ధిలో మోది పాత్ర ప్రజలకు వర్ణించాలని అన్నారు. ఈసారి దేశంలో ఎన్డీఏ కూటమి 400 పైచిలుకు స్థానాలను గెలిచి దేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోది ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి ఒక్క కార్యకర్త శ్రమించి ప్రతి బూతుకు 370 ఓట్లు బీజేపీకి పడేలా పని చేయాలని అన్నారు. ఈ నెల 7వ తేదీన  ఆదివారం వట్టం రవి ఏసీ ఫంక్షన్ హాల్‌లో మక్తల్ బిజెపి అర్బన్ మరియు రూరల్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశ ము ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి డి.కె అరుణమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని తెలిపారు. కావున భారతీయ జనతా పార్టీ జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకు లు కల్లూరి నాగప్ప, బాల్చెడ్ మల్లికార్జున్, రేణుక నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, శివరాములు, విద్యాసాగర్ బీజేవైఎం అధ్యక్షులు నరసింహ, గార్లపల్లి రాజగౌడ్, కృష్ణమూర్తి, రాజు,శేఖర్, ఆంజనేయులు పాల్గొన్నారు.



## ఎమ్మెలే నూతన గృహప్రవేశంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు

**వనపర్తి ఏప్రిల్ 6 (జనం సాక్షి)**

వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి స్వగ్రామం పెద్దమందడి మండలంలోని మంగంపల్లిలో నూతన గృహప్రవేశ కార్యక్రమంలో శ్రీ రంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ బీరం రాజశేఖర్ రెడ్డి ఈ కురుమన్న ఆశన్న జానంపేట విజయ్ కుమార్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి వెంకటేశ్వర రెడ్డి మాజీ సర్పంచ్ బజారయ్య నాగసానిపల్లె యువ నాయకుడు పరుశరాం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మాదిగల చైతన్య కోసం మరో పల్లె నిద్ర చేస్తా

### తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ

**వీపనగండ్ల ఏప్రిల్ 6 (జనం సాక్షి)**

పరంపోగు ఇనం భూములకు, విద్య హక్కు చట్టం అమలుకై మాదిగ వాడలో పల్లెనిద్ర కార్యక్రమం చేపడతామని, తెలంగాణ దండోరా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మీసాల రామన్న మాదిగ తెలిపారు. విలేకరుల సమావేశంలో మీసాల రామన్న మాదిగ మాట్లాడుతూ..ఆర్థికంగ, రాజకీయంగా, సామాజికంగా మాదిగలను చైతన్యం చేయడం కోసం, మాదిగలకు రావలసిన హక్కులను అమలుకై, అదేవిధంగా విద్య హక్కు చట్టం అమలయితే ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడం కోసం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సెగ్మెంట్ లో నిర్వహించే పల్లెనిద్ర కార్యక్రమాన్ని త్వరలో ప్రకటిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దండోరా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ, రాష్ట్ర కార్యదర్శి మంతటి గోపి మాదిగ, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు బోల్లె విష్ణు మాదిగ, జిల్లా నాయకులు దర్శనాల సాయికుమార్, ఎల్లయ్య, నరసింహ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## చేతి పంపులకు మరమత్తులు

**అలంపూర్ ఏప్రిల్ 5(జనం సాక్షి)**

వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలనీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జరిచేయడంతో ఇటిక్యాల మండలంలో పరిధిలో నీ పెద్దదిన్నె గ్రామంలో శుక్రవారం పంచాయతీ కార్య దర్శి రామకృష్ణ గత 5సంవత్సరాలగా పాడై పోయిన చేతి పంపులకు మరమత్తులు చేయించి  చేతి పంపులలో రంధ్రాలు పడిన పైపులను తొలగించడంతో పాటు వాటి స్థానంలో కొత్త పైపులను వేయించారు. ఈసందర్బంగా పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో నీటి కొరత తీర్చాడం కోసం ఉన్నత అధికారుల అదేశం మేరకు రిపేర్ చేయించడం జరిగింది, చేతి పంపులను గ్రామస్తులు ఉపయోగించుకోవాలి అన్నారు. గ్రామం లో ఉన్న నాలుగు చేతిపంపు లాను రిపేర్ చేయించడం జరిగింది అని తెలిపారు.

# దివ్యాంగులపై మానవత్వం చాటుకున్న కాంగ్రెస్

## వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బిజ్వార్ నగేష్ గౌడ్



**మక్తల్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)**

దివ్యాంగులపై మానవత్వం చాటుకున్న కాంగ్రెస్ పార్టీ అని వికలాంగుల రాజ్యాధికార సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బిజ్వార్ నగేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈరోజు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో 8వ పేజీలోనే 8, 9 అంశాలలో దివ్యాంగులకు స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తూ అదే విధంగా 2016 హక్కుల చట్టం పూర్తిస్థాయిలో అమలు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము. గతంలో 1975లో ఐక్యరాజ్యసమితి వికలాంగుల గురించి పార్లమెంటులో చట్టం తేవాలని ఆదేశిస్తే అందుకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం 1982లో దివ్యాంగులకు మూడు శాతం రిజర్వేషన్ తో పాటుగా నాలుగు నుంచి ఏడు రకాల దివ్యాంగులను గుర్తించిందని అన్నారు. ఆ తర్వాత 2014లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడు శాతం రిజర్వేషన్‌తో 14 రకాలుగా దివ్యాంగులను గుర్తించడమైనది. ఆ తర్వాత 2016లో బిజెపి ప్రభుత్వం ఏడు శాతం ఉన్న రిజర్వేషన్ను నాలుగు శా తానికి కుదించి 14 రకాలు ఉన్న వికాలాంగులను 21 రకాలుగా పెం చింది. అంటే ఈరోజు బిజెపి ప్రభుత్వం గతంలో కాంగ్రెస్ ఏడు శాతం రిజర్వేషన్‌ని నాలుగు శాతానికి కుదించి దివ్యాంగులకు తీవ్ర అన్యాయం చేసిందని చెప్పి ఆరోపించడం అయినది ఎప్పటికైనా దివ్యాంగులకు కాంగ్రెస్ హయంలోనే మేలు జరుగుతుందని దివ్యాంగులందరూ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాల్సిన అవసరం ఉన్నదని అన్నారు.



## మక్తల్ భీమా క్లబ్‌ను సందర్శించిన సెకండ్ వైస్ డిస్టిక్ గవర్నర్

మక్తల్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)

లయన్స్ క్లబ్ మక్తల్ బీమాను సందర్శించిన లయన్ సురేష్ జిగ్నాని డిస్టిక్ జిఎల్టి కోఆర్డినేటర్, 24-25 లయన్ స్టిక్ ఇయర్ కు సంబంధించి నూతన గవర్నర్ ఎన్నికల్లో భాగంగా తన అభ్యర్థిత్వాన్ని బలపరచాల్సిందిగా లయన్స్ క్లబ్ ఆఫ్ మక్తల్ బీమా సీనియర్ సభ్యులను కోరారు. డిస్టిక్320ఎలో అత్యంత సీనియర్ క్లబ్ మక్తల్ భీమా ఎన్నో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ జిల్లాలోనే ఉత్తమ సేవా క్లబ్‌గా పేరు రావడం అభినందనీయమని లయన్ జిజ్ఞాని అన్నారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి లయన్స్ క్లబ్ మక్తల్ బీమా పూర్వపు అధ్యక్షునిగా ఉండడం సీనియర్ సభ్యునిగా ఆయన ఎన్నో సేవలను మక్తల్ బీమాకు అందించడం పట్ల ప్రత్యేకంగా కలుసుకొని సన్మానించారు. డిస్టిక్320ఎ గవర్నర్‌గా ఎన్నిక చేయబోతున్న లయన్ సురేష్ జిజ్ఞాని ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ బి.అంబాదాస్ రావు అధ్యక్షులు, లయన్ ఏ రవికుమార్ డిస్టిక్ క్యాబినెట్ అడిషనల్ ట్రెజరర్, లయన్ డాక్టర్ శ్రీరామ్ జిఎల్టి కోఆర్డినేటర్, లయన్ టీ నాగరాజు రీజన్ సెక్రెటరీ కావలితయప్ప, లయన్ ఆడం సత్యనారాయణ లయన్ పృథ్వీరాజ్, లయన్ అడ్వకేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని శవానికి ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్య క్రియలు

**పటాన్చెరు ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

గుర్తు తెలియని మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి దాని నుండి వాసనలు అధికమవడంతో అటువైపు నుండి వెళ్తున్న ప్రజలు దానికి గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మృతి చెందిన వ్యక్తి సమాచారం తెలియకపోవడంతో అనాధ శవంగా గుర్తించి శవానికి అంత్యక్రియలు నిర్వహించేందుకు పోలీసులు ఎండిఆర్ ఫౌండేషన్ కి సమాచారం ఇచ్చారు. శుక్రవారం నాడు సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం అమీన్పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్ మరియు గండిగూడెం గ్రామాల రింగురోడ్డు సమీపంలో 30 నుంచి 35 సంవత్సరాలు మధ్యలో ఉన్న పూర్తిగా కుళ్ళిపోయిన స్థితిలో ఉన్న మృతదేహాన్ని గమనించినటువంటి ప్రజలు వాసన బాగా రావడంతో పోలీస్ స్టేషన్ఁు సమాచారం అందించగా, అతని గురించి ఎటు వంటి సమాచారం అందకపోవడంతో ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ పృథ్వీరాజ్ ఆర్థిక సహాయంతో ఎండీఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మధు అంత్యక్రియలు నిర్వహించారు.

# రైతుల హామీలపై కాంగ్రెస్‌ను ప్రశ్నిస్తాం..నిలదీస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

హామీలను నెరవేర్చే వరకు ఈ జూట సర్కార్‌ను వదిలిపెట్టమని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ అన్నారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు శుక్రవారం మహబూబ్ నగర్ లోని టీటీడీ కల్యాణ మండపం వద్ద నిర్వహించిన రైతు సత్యాగ్రహ దీక్షలో పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వదిలి పెట్టమని, రైతులకు భరోసా ఇచ్చేందుకే బీజేపీ రైతు సత్యాగ్రహ దీక్షలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై రైతులు ప్రశ్నిస్తున్నారని , అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామన్న రైతుబంధు, 2 లక్షల రుణమాఫీ, 25 వేల పంట నష్టపరిహారం, 12 వేల భృతి, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు ఇస్తామన్న 500 బోనస్ ఏమైందని గ్రామాల్లో రైతులు ప్రశ్నిస్తున్నారని, వారికి మద్దతుగా మేమున్నమన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల కోసం రైతులకు అబద్ధపు మాటలతో నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ కు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని ఆమె పేర్కన్నారు . పార్లమెంట్ ఎన్నికల్లో ఎలా గెలవాలన్న ధ్యాస తప్పితే , రైతుల గురించి ఆలోచించే టైమ్స్ కాంగ్రెస్ కు లేదా అని ఆమె ప్రశ్నించారు . ప్రాజెక్ట్ లలో నీళ్లు లేవని, భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లలో నీళ్లు లేక గ్రామీణ ప్రాంతాల్లో పంటలు ఎండుతున్నాయని, తాగునీరు, విద్యుత్ కొరత, ఉన్నప్పటికీ రైతులను, ప్రజలను పట్టించుకోకుండా కాంగ్రెస్ పార్టీ మరోసారి ప్రజలను మోసగించి పార్లమెంట్ ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నిస్తుందన్నారు. గ్రామాల్లో రైతులు కాంగ్రెస్ ను నలదీస్తే ఎన్నికల కోడ్ ముగిశాక ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ప్రజలను మభ్యపెడుతుందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలతో మళ్లీ ప్రజల ముందుకు వస్తుందని వారి జూట మాటలను నమ్మి వారికి ఓట్లు వేయవద్దని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం అవినీతిని ఎండగడుతూ బీజేపీ పోరాటం చేస్తే, కళ్లబొల్లి మాటలతో అరుగ్యారంటీల పేరుతో అబద్ధపు మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిందన్నారు. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ కు చిత్తశుద్ధి లేదని, హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకముందు ఏమి చేయలేదన్న విషయం ప్రజలు, రైతులకు అర్థమైంది అన్నారు . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతుకు సబ్సిడి పై ఎరువులు , రైతులకు ఏడాదికి 6 వేల పెట్టుబడి సాయం, గ్రామీణ ప్రాంతం రైతులకోసం ఎరువులు చల్లేందుకు డ్రోన్స్ అందిస్తూ రైతుకు వెన్నుధన్నుగా నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉందన్నారు . ఆరోగ్యకరమైన పంటల సాగుతో పాటు, వాటి ఎగుమతులకు కూడా చర్యలు చేపడుతోందని, సేంద్రియ పద్ధతుల్లో పంటలు సాగు చేసేలా మోడీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భాజపా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 05 (జనం సాక్షి)**

భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సత్యాగ్రహ దీక్ష ను వనపర్తి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో నిర్వహించారు. రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో రైతుల పక్షాన రైతు సత్యాగ్రహ దీక్షలో భాగంగా బిజెపి జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతులందరికీ 2లక్షల ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయాలని, రైతు భరోసా పేరుతో 15000 ఎకరానికి రైతు ఖాతాలో జమ చేయాలని, కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌గా రూపాయలు500 ఇవ్వాలని ,ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు రూపాయలు25000 ఇవ్వాలని ,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వనపర్తి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.మాధవ రెడ్డి రాంరెడ్డి జ్ఞానేశ్వర్ రైతులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల కష్టాలు చూసైనా చలించండి

- ప్లాస్టిక్ బాటిల్స్ వ్యర్థ పదార్థాలు కాలువల్లో వేయకండి
- కౌన్సిలర్ ఆలేఖ్య తిరుమల్

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 05 (జనంసాక్షి)**

ప్లాస్టిక్ బాటిల్స్ వ్యర్థ పదార్థాలు మురుగు కాలువల్లో వేయకండని,పారిశుద్ధ కార్మికుల కష్టాలు చూసైనా చలించాలని స్థానిక కౌన్సిలర్ ఆలేఖ్య తిరుమల్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఇంటి ముందుకు చెత్త సేకరణ కొరకై ఆటోలు నిత్యం వస్తూ ఉన్నాయి. వాటిలోనే ప్లాస్టిక్ బాటిల్స్ ఇతర వ్యర్తపదార్థాలను చెత్తను ఇంటి ముందుకు వచ్చే ఆటోలోనే వేయండి అలాకాకుండా మురుగు కాలువలో వేయడం వల్ల మురుగు నీరు ప్రవహించడం ఆగిపోయి మురుగు పేరి దుర్గంధం ఏర్పడుతుంది. వాటి వల్ల ప్రజలకు అనారోగ్యం పాలు కావడం మరియు పారిశుద్ధ్య కార్మికులకు వాటిని తొలగించడానికి నానా ఇబ్బందులు ఎదుర్కొని అర్ధ ఆయుష్షుతో అనేకమంది కార్మికులు మరణించడం జరుగుతున్నది. కాబట్టి అర్థం చేసుకొని స్వచ్ఛ వనపర్తి కొరకై మురుగు కాలువలో బాటిల్స్ వ్యర్థ పదార్థాలు వేయడం మానాలని కోరుతున్నాను.

## బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శం

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం మన అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఉన్నతమైన చదువు, ఆశయాలతోనే ప్రతి ఒక్కరి జీవితం బాగుపడుతుందన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి పెద్ద ఎత్తున జరుపుకోవడం మహనీయుల జీవిత చరిత్ర నేటి యువత తెలుసుకోవాలని మారుమూల కుటుంబంలో పుట్టి అత్యుత్తమ ఉప ప్రధాని స్థాయికి ఎదగడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని మహనీయుల ఆశయ సాధనకు మనందరం పాటుపడాలని, బాబు బాబు జగ్జీవన్ రామ్ అనేక మంత్రి పదవులు ఇచ్చినా కూడా ఆ పదవులకు వన్నెతెచ్చిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ, డిఎస్‌సిడిఓ విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావు ,తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ సంబంధిత ఎస్సీ సంక్షేమ శాఖ పాఠశాలల సంక్షేమ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీతమ్ ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ అవగాహన

**పటాన్చెరువు ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో రాజమండ్రిలోని ఐసీఎస్ఈ అనుబంధ పాఠశాల ఫ్యూచర్ కిడ్స్ అవగాహనా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్టు ఉపకులపతి ప్రొఫెసర్ దయానంద సిద్ధవట్టం శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. ఫ్యూచర్ కిడ్స్ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ఉన్నత విద్యకు అందించడం, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా వారిని సన్నద్ధం చేయడం లక్ష్యంగా ఈ అవగాహన కుదిరిందన్నారు. తన సమక్షంలో జరిగిన ఈ అవగాహనా ఒప్పందంపై గీతం రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్, ఫ్యూచర్ కిడ్స్ పాఠశాల ముఖ్య కార్యనిర్వహణాధికారి ఏలేటి రుద్రశ్రీ మహస్వి సంతకాలు చేసినట్టు తెలియజేశారు. క్లిష్టమైన ఆలోచనా నైపుణ్యాలకు



ఫ్యూచర్ కిడ్స్ ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, విద్యార్థులను నిపుణులుగా తీర్చిదిద్దడంలో పేర్గాంచిందన్నారు. గీతమ్‌తో ఈ సహకారం, విద్యార్థులు ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు సాఫీగా మారేలా చేస్తుందని తెలిపారు. ఫ్యూచర్ కిడ్స్ త్రిభాషా పద్ధతికి, గీతం ఆంగ్ల మాధ్యమ బోధన తోడై ప్రపంచ అవసరాలను అనుగుణంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తుందని వీసీ అభిలషించారు. ఈ కార్యక్రమంలో ఫ్యూచర్ కిడ్స్ ప్రిన్సిపాల్ శేష గిరిధర్, అకడమిక్ హెడ్ హర్షిణి, గీతం విశాఖపట్నం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ వెగౌతమరావు, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ నిర్మలరావు తదితరులు పాల్గొన్నట్టు ఆయన వివరించారు.

### గీతంలో రక్తదాన శిబిరం

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లెఫ్ట్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సంయుక్తంగా శుక్రవారం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఎన్టీఆర్ రక్త నిధి సౌజన్యంతో, రక్తదానాన్ని ప్రోత్సహించడం, క్లిష్టమైన పరిస్థితులలో ప్రాణాన్ని కాపాడడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు.

## చాకరిమెట్లలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

శివ్వంపేట ఏప్రిల్ 5 (జనం సాక్షి):

నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రసిద్ధ చిన్నగొట్టిముక్ల గ్రామ శివారులోనీ చాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామినీ శుక్రవారం సునీతా లక్ష్మారెడ్డి దర్శించుకొని దేవాలయంలో మృత్యుంజయ హోమం నిర్వహించి, ఆంజనేయ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డికి ఆలయ ఫౌండర్ చైర్మన్ భాస్కరరాయని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శాలువాలతో సునీతా లక్ష్మారెడ్డినీ ఘనంగా సన్మానించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. చాకరిమెట్లలో సునీతాలక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త, వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, పీఏసీఎస్ వైస్ వేణుగోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు వాకిటి హనుమంత రెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు గొల్ల శ్రీశైలం యాదవ్, యధాగౌడ్, ప్రభాకర్ రెడ్డి, మర్రి మహేందర్ రెడ్డి, పానగారి వెంకటేశం, సంతోష్ రెడ్డి, మైపాల్ రెడ్డి, బిక్షపతి రెడ్డిలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





## ఘనంగా శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**సదాశివపేట ఏప్రిల్ 5 (జనం సాక్షి):**

పట్టణంలోని గంజి వెనక శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయ ద్వితీయ వార్షికోత్స వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం స్థానిక దుర్గా భవాని మాత దేవాలయం నుండి మహిళలు కళాశాల ఊరేగింపుతో మరియు పంచముఖ ఆంజనేయస్వామి పల్లకి సేవ ఊరేగింపు ఆలయం వరకు నిర్వహించి ఆలయ కమిటీ అధ్యక్షుడు వెంకటాపురం సత్యనారాయణ ,సుజాత దంపతుల ఆధ్వర్యంలో అభిషేకం ,హోమం ,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ వేడుకలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వెంకటాపురం జీవన్, జితేందర్, శ్రీకాంత్, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, నర్సింలు, చంద్రసేన, గణేష్, వెంకట్ మరియు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.